సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

పెద్దతండాలో చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, జూలై 23 : పురాతన కాలం నుంచి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దతండాలో సోమవారం రాత్రి నిర్వహించిన తీజ్ పండుగలో ఆయన పాల్గొన్నారు. తండాలోని ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. గిరిజనులకు చీరెలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల్లో నేటికి పురాతన సంప్రదాయ పద్ధతులకు పెద్దపీట వేయడం మంచి ఆచారమన్నారు. జాతరలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సిద్దూ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మంగళపల్లిలో జ్వరాలు తగ్గే వరకు వైద్యశిబిరం

● ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కల్యాణ్ చక్రవర్తి

మంగళపల్లిలో వివరాలు తెలుసుకుంటున్న ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కల్యాణ్ చక్రవర్తి

నకిరేకల్, జూలై 23 : మండలం మంగళపల్లి గ్రామంలో రోగులకు జ్వరాలు, ఒళ్లు నొప్పులు తగ్గే వరకు వైద్య శిబిరం కొనసాగించాలని ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కల్యాణ్ చక్రవర్తి వైద్య సిబ్బందిని ఆదేశించారు. నకిరేకల్ విష జ్వరాలు సోకడంతో మంగళవారం జ్వరాలపై సర్వే చేపట్టారు. పలు వీధుల్లో కలియతిరుగుతూ నీటి సంపులను, మురుగుకాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో 58 మందికి జ్వరం సోకగా 52 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి నల్లగొండ టీ హబ్‌కు పంపించామని, మిగిలిన ఆరుగురి రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశామని వైద్యాధికారి యోగస్వీ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, డీఎంఓ దుర్గయ్య, నకిరేకల్ మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, ఎంపీ ఓ అథర్ పర్వేజ్, ఎల్‌హెచ్‌పీలు కావ్య, జాన్సీ, ఈశ్వరి, సీహెచ్ఓ సునంద, ఎంపీహెచ్ఈఓలు రాపో లు రవి, వి. నర్సింహచారి, కార్యదర్శి రవీందర్ రెడ్డి, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

పెద్దపూర: కస్తూర్బా గాంధీ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వీరాబాబు

పెద్దపూర, జూలై 23 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల, బాల్యవివాహాల నిర్మూలనపై ఎస్ఐ పి.వీరాబాబు ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళాబృందంతో ఆట పాట కార్యక్రమం ద్వారా మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజానికి చీడల పీడుస్తున్నా గంజాయి, డ్రగ్స్ పై నియంత్రణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.అలాగే సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాలు, భ్రూణ హత్యల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియా ప్రభావం, చదువుల విలువల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రధాన రహదారిపై సమస్యలను పరిష్కరించాలని నిరసన

దామరచర్ల, జూలై 23 : మండల కేంద్రంలోని నార్కట్‌పల్లి–అద్దంకి ప్రధాన రహదారిపై నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల శాఖ మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ మాట్లాడుతూ ప్రధాన రహదారిపై నాలుగు కూడళ్లలో కొన్నేండ్లుగా సమస్యలు తిష్ట వేశాయని, చిన్న పాటి వానలకు కూడా నీరు నిలిచిపోయి, బురద పేర్కొని పోయి ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. మండలంలోని యాదాద్రి పవర్ ప్లాంటు పరిసర గ్రామాల అభివృద్ధికి 100 కోట్లు కేటాయించినా నిధులు ఎటూపోయాయనీ ఆయన ప్రశ్నించారు. సమస్య పట్టించుకోక పోతే ఆందోళన కార్యక్రమాలను చేపడ్తామని ఆయన అన్నారు.

ఎల్ ఈడీ ట్యూబ్ లైట్ తయారీపై విద్యార్థులకు వర్క్‌షాప్

నల్లగొండ సిటీ, జూలై 23 : ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ తయారీపై గురువారం విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ,వాతావరణ మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ పర్యవేక్షణలో నేషనల్ గ్రీన్‌కార్ప్స్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎంపిక చేయబడిన 50 పాఠశాలలో విధ్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌జీసీ ఎకో క్లబ్ కలిగిన పాఠశాల నుంచి 8,9 తరగతుల చెందిన ముగ్గురు విధ్యార్థులు ఒక గైడ్ టీచర్ పాల్గోన వచ్చని పేర్కొన్నారు.

బదిరుల పాఠశాలకు వంట సామగ్రి అందజేత

కొండమల్లేపల్లిలో బధిరుల పాఠశాలకు ఇడ్లీ పాత్ర, మిక్సీ అందజేస్తున్న దేవరకొండ లయన్స్ క్లబ్ సభ్యులు

కొండమల్లేపల్లి, జూలై 23 : మండలంలోని కేశ్యతండా గ్రామ పంచాయతీలోని జోగ్యతండా సమీపంలో గల తెలంగాణ సోలిడార్ పాఠశాలకు మంగళవారం దేవరకొండ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ భిక్షమయ్య– యాదమ్మ కుమార్తె ఈపూరి వర్ష– అనిల్‌కుమార్ బదిరుల విద్యార్థులకు ఇడ్లీ పాత్ర, మిక్సీని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అండ్ సహాస్ర అధ్యక్షుడు పార్వతి, జోన్ చైర్మన్ భిక్షమయ్య, సముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్, సిరందాసు కృష్ణయ్య, కుంచకూరి లక్ష్మణ్, వనం శ్రీను, దినేశ్, లకుమారపు మల్లయ్య, పాఠశాల సిబ్బంది, చాట్ల భాస్కర్, సురేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

LOST

★ అలకుంట్ల శ్రీధర్, S/o. లేట్ అలకుంట్ల యాదగిరి, R/o. నవ్య నిలయం, విద్యానగర్, ఎదురుగా, సబ్-జైలు రోడ్, మిర్యాలగూడ, జిల్లా: నల్గొండ-508 207 అనే నేను తేది: 02/06/2024 ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ RTC బస్టాండ్‌లో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. W4054804, జారీ చేసిన తేది: 01/09/2022 పోయినది. ఎవరికైనా దొరికినవారు సంప్రదించగలరు. Ph: 9866582282.
NT-325896

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్‌నగర్ : 9182777638

ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి సహకరించాలి

● పారిశ్రామిక వేత్తల సమావేశంలో కలెక్టర్ నారాయణ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

నల్లగొండ, జూలై 23 : జిల్లాలో ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటుకు ధీటుగా ముందుకు నడిపించాలంటే కార్పొరేట్ రంగంలో స్థిరపడ్డ వారు ముందుకు వచ్చి సాయం చేయాలని కలెక్టర్ నారాయణ రెడ్డి కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన జిల్లాలోని పలువురు పారిశ్రామిక వేత్తలు, పలు రంగాల్లో స్థిరపడ్డ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు, ఆయా రంగాల్లో స్థిరపడ్డ ఆర్థికంగా నిలదొక్కుకున్న వాళ్లు ముందుకు వచ్చి విద్య, వైద్య రంగాలపై దృష్టి సారించి ప్రైవేటు సంస్థలు, విద్యాలయాలు, కార్పొరేట్ ఆస్పత్రులకు అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నియోజకవర్గంలో వారు కొన్ని పాఠశాలలు, వైద్య శాలలు దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కోసం జిల్లాలో 936 పాఠశాలలకు రూ.48 కోట్లు కేటాయించగా అందులో ఇప్పటి వరకు రూ.40 కోట్ల పనులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నందున స్థానిక పారిశ్రామిక వేత్తలు తమ వంతుగా సాయం చేయాలని కోరారు. సాయం చేయాలి అనుకున్న వారు కలెక్టర్ పేరు మీద డీడీ తీసి అందజేయాలని సూచించారు.

కాగా కలెక్టర్ సూచనకు గెజిటెడ్ అధికారులు స్పందిస్తూ ఒక రోజు వేతనాన్ని విరాళంగా ఇస్తామని ప్రకటించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ జీఎం కోటేశ్వర్ రావు, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, పలువురు పారిశ్రామిక వేత్తలు, రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

12వ బెటాలియన్‌ను సందర్శించిన స్పెషల్ పోలీస్ అదనపు డీజీపీ

బెటాలియన్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న తెలంగాణ స్పెషల్ పోలీస్ అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్

నీలగిరి, జూలై 23 : ఇటీవల రాష్ట్ర స్పెషల్ పోలీస్ అదనపు డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్‌కుమార్ జైన్ మంగళవారం నల్లగొండలోని 12వ బెటాలియన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బెటాలియన్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. గ్రౌండ్‌లో మొక్కలు నాటి సిబ్బందితో చర్చించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్, కమాండెంట్ సత్యశ్రీనివాస్‌రావు, అదనపు కమాండెంట్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

● మర్రిగూడ వైద్యాధికారి డాక్టర్ సుమన్

మునుగోడు : విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నర్మద

మర్రిగూడ, జూలై 23 : హాస్టళ్లలో పరిసరాలను శుభ్ర ంగా ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ సూ చించారు. మండలకేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలను మంగళవారం వైద్య సిబ్బందితో కలిసి ఆయన సందర్శించారు. హాస్టల్‌లోని వంటగది, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. లేనిపక్షంలో సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో హెచ్ఈఓ విజయ ప్రసాద్, ఏఎన్ఎంలు, పాల్గొ న్నారు.

విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

మునుగోడు : సీజనల్ వ్యాధుల సోకకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ నర్మద అన్నారు. మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత చాల అవసరమని మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వానకాలంలో జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్,ఏఎన్ఎం పాల్గొన్నారు.

గుర్రంపోడ్ పీహెచ్‌సీ తనిఖీ

గుర్రంపోడ్ : పీహెచ్‌సీ తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, జూలై 23 : మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రంలో పరిశుభ్రతను పాటి ంచాలని సూచించారు. రోగులతో స్నే హంగా మెలగాలని అన్నా రు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల పాల్వాయిలో మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జి.కిరణకుమార్, ఎంపీడీఓ మంజుల, వైద్యాధికారి భవానీచక్రవర్తి, ఆర్ఐ మురళీ కృష్ణ, ఆర్ఐ హబీబ్, సైదులు పాల్గొన్నారు.

హాలియా జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలి: ఎస్ఎఫ్ఐ

హాలియా, జూలై 23 : విద్యా రంగ సమస్యలను పరిష్కారం–ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఎఫ్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా వ్యాప్త సర్వేలో భాగంగా మంగళవారం ఆ సంఘం నాయకులు హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి కోరె రమేశ్ మాట్లాడుతూ హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కళాశాలల్లో కూడ మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో ఆయన వెంట ఆ సంఘ నాయకులు వర్షిత్, చందు, జానీ, స్వప్న, సంధ్య తదితరులున్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి : బీజేపీ

కట్టంగూర్, జూలై 22 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేశ్ అన్నారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తాసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భాగ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పినా కాంగ్రెస్ ఆరు నెలు పూర్తి కావస్తున్నా నేటికీ అమలు చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పబ్బు వెంకన్న, బీసీ మోర్చా మండలాధ్యక్షుడు బొడ్డుపల్లి ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, భాస్కర్, జలేంద్రాచారి, నాగరాజు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ

మిర్యాలగూడ టౌన్, జూలై 23 : హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పల్లపుశ్రీనివాస్ కుటుంబానికి మంగళవారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. శ్రీనివాస్‌కు కొద్ది కాలం క్రితం పక్షవాతం రావడంతో ఇంటికి పరిమితమయ్యాడు. కుటుంబ పోషణ గడవక చాలా ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని తెలుసుకొన్నారు. దాంతో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ నిర్వాహకుడు హన్యానాయక్ 25 కిలోల బియ్యం, నిత్యావసరాలను అందించాడు. కార్యక్రమంలో చర్చ్ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తలూర్‌కు బస్ సర్వీసును పునరుద్ధరించాలని వినతి

శాలిగౌరారం, జూలై 23: మండలంలోని చిత్తలూర్ గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు దాసరి దేవాచిత్తం, నారాయణ, మల్లయ్య, అల్లె రాములు, వెంకన్నలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వల్లాల మోడల్‌స్కూల్ సమయానికి నడిపే బస్సు పాఠశాల సమయం ముగిశాక బస్సు నకిరేకల్‌లో ఖాళీగా ఉంటుందని, ఆ సమయంలో నకిరేకల్ నుంచి శాలిగౌరారం మండల కేంద్రం మీదుగా చిత్తలూర్ గ్రామానికి నడపాలని కోరినట్లు వారు పేర్కొన్నారు.

నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

చందంపేట(దేవరకొండ), జూలై 23 : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం దేవరకొండలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ దేవరకొండ మండలాధ్యక్షుడు టీవీఎన్.రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.

నేడు నందికొండలో మీట్ యువర్ ఎస్పీ

నందికొండ, జూలై 23 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నందికొండలో మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని బుధవారం హిల్‌కాలనీ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్నామని ఎస్ఐ సంపత్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు తమ సమస్యలను ఎస్పీ శరత్ చంద్ర పవర్‌కు దృష్టికి తీసుకెళ్లి సత్వరం న్యాయం చేయడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం 10 గంటల నిర్వహించే కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జూలై 23 :విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నవీద్‌హమ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దారుషాఫాకాలనీ, భారత్ గ్యాస్, శంష్‌నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంతా ల్లో విద్యుత్ నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో అగ్నిమాపక అధికారి ఆత్మహత్య

రాజు (ఫైల్)

నీలగిరి, జూలై 23 : కుటుంబ కలహాలతో జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి కేతారపు రాజు(36) ఆత్మహత్య చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన కేతారపు రాజుకు జిల్లా కేంద్రానికి చెందిన యువతితో కొన్నేండ్ల క్రితం వివాహమైంది. షాద్‌నగర్‌లో అదనపు అగ్నిమాపక అధికారిగా పనిచేస్తూ హైదరాబాద్‌లో నివాసం ఉండేవాడు. అయితే ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా నల్లగొండ జిల్లాకు బదిలీ య్యారు. దాంతో జిల్లా కేంద్రంలోని కతాల్‌గూడ సమీపంలోని గ్రీన్ సిటీకి నివాసం మార్చాడు. ఈ నెల 22న మధ్యా హ్నం నల్లగొండ జిల్లా కార్యాలయంలో రిపో ర్టు చేశాడు. అనంతరం భార్యాభర్తల గొడవల నేపథ్యంలో ఇంటికి వెళ్లి గడ్డి మందు తాగాడు. దాంతో అతడ్ని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మంగళవారం ఉదయం మృతి చెందాడు. రాజు తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. రాజుకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో బర్రె మృతి

శాలిగౌరారం, జూలై 23: విద్యుదాఘాతంతో బర్రె మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని శ్మశానవాటిక సమీపంలో జరిగింది. శాలిగౌరారం గ్రామానికి చెందిన నర్సింహాచార్యులుకు చెందిన బర్రె మంగళవారం మేతమేసుకుంటూ వెళ్తున్న క్రమంలో తెగిపడిన కరెంట్ వైర్ తగిలి మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. బర్రె విలువ రూ.50 వేల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు

నకిరేకల్, జూలై 23 : పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూటీఎస్ నకిరేకల్ మండలశాఖ అధ్యక్షురాలు కడారి అనిత ఆధ్వర్యంలో సభ్యత్వ నమో దు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డిని సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన లింగం గౌడ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన చెర్కు లింగం గౌడ్

మర్రిగూడ, జూలై 23 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన జిల్లా నాయకుడు చెర్కు లింగం గౌడ్ మంగళవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని కార్యకర్తలు నిరుత్సాహపడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు లింగం గౌడ్ తెలిపారు.

దివ్యాంగులను కించపర్చడం స్మితా సబర్వాల్‌కు తగదు

● మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
● బాలలత వంటి వారు ఎంతో మందికి ఆదర్శంగా ఉన్నారు

నల్లగొండ, జూలై 23 : ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దివ్యాంగులను అవహేళన చేసే విధంగా మాట్లాడడం సరికాదని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఓ అధికారి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ దివ్యాంగులను కించపరిచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. నీ భర్త ఓ ఐపీఎస్, నువ్వు ఓ ఐఏఎస్ కావడంతో కండ్లు నెత్తికెక్కి అవహేళనగా మాట్లాడుతున్నారన్నారు. దివ్యాంగుల మనోధైర్యం దెబ్బతినేలా కుట్ర చేస్తున్న స్మితా సబర్వాల్ మెంటల్‌గా అన్‌ఫిట్ అన్న ఆయన ఐఏఎస్‌గా ఆమె సేవలు నిలుపుదల చేసి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. నేడు సమాజంలో ఎన్నో అవమానాలు దివ్యాంగులపై జరుగుతున్నప్పటికీ అనేక ఆటు పోటులను ఎదుర్కొంటున్న బాలలత లాంటి దివ్యాంగురాలు ఐఏఎస్ కాగలిగారని...అంతేకాకుండా ఒక ఐఏఎస్ అకాడమీ ప్రారంభించి ఎంతో మందిని ఐఏఎస్‌లను తయారు చేస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి హేళన చేస్తారా అని ప్రశ్నించారు. సమాజంలో ప్రపంచమే గర్వించదగ్గ దివ్యాంగులు ఎంతో మంది ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన ఆమెకు హితవు పలికారు.

స్మితా సబర్వాల్ క్షమాపణ చెప్పాలి : బీఎస్పీ

చిట్యాల, జూలై 23 : సివిల్స్ సర్వీస్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ అనుచిత వ్యా ఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని, ఈ వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు తూట్లు పొడిచేలా ఉన్నాయని ఆమె అన్నారు. దివ్యాంగుల్లో మానసిక స్థైర్యం నింపి వారిని ప్రోత్సహించాలే తప్ప ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేయకూడదని ఆమె అన్నారు.

● కట్టంగూర్ :ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వెంటనే క్షమాపణ చెప్పాలని బీఎస్పీ మిషనరీ వర్కర్ కత్తు కాన్షీరాం డిమాండ్. కట్టంగూర్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అత్యున్నత పదవిలో ఉండి దివ్యాంగుల ఆత్మగౌరాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్క